# పాకెట్ మనీ



"సుధా ఒకసారి యిలా వస్తావూ?" ముందు వసారాలో నుండి అరిచింది భారతి.

"వస్తున్నానక్కా" చదువుతున్న నవల అలాగే పట్టుకొని వచ్చింది సుధ.

"చీరలవాడు వచ్చాడు, ఒక చీర తీసుకోవాలనివుంది. నీ సెలక్షన్ బాగుంటుందని పిలుస్తున్నాను" అన్నది భారతి.

"మంచి పట్టులోవుంది నవల. మధ్యలో కదిపావు. నీకు నచ్చినచీరలు తీసుకోరాదూ?" నవ్వుతూనే విసుక్కుంది సుధ.

"నవల తర్వాత చదువుకోవచ్చు. నువ్వు ముందిలా రా" అన్నది భారతి.

ఉసూరుమంటూ వచ్చి ముందు

జయశ్రీ

వసారా కుర్చీలో కూర్చుంది సుధ. ఇద్దరూ కలిసి చీరలన్నింటినీ పరీక్షించారు. చివరకి ఒకచీర ఎంచుకొన్నారు.

"నువ్వుకూడా ఒక చీర తీసుకుంటావా?" అన్నది భారతి.

"నాకేం వద్దక్కా. చీరలు నాకు నచ్చలేదు."

"పోనీ జాకెట్‌పీస్ ఐనా తీసుకో" అన్నది భారతి.

"ఇప్పుడేం కులేదక్కా. తర్వాత చూద వచ్చులే" అంటూ యింట్లోకి వెళ్లిపోయింది సుధ. భారతి ఏదో అంటున్నా వినిపించుకోలేదు.

సాయంత్రం రవి యింటికి వచ్చేసరికి ఏదో ఆలోచిస్తూ మంచంమీద పడుకొనివుంది సుధ.

"నిద్రపోతున్నావా?" మెల్లగా పలకరించాడు రవి.

"అలా వున్నావేం. తల నొప్పిగా వుందా?" పై విప్పుతూ అన్నాడు రవి.

"వూహూ" అన్నది సుధ.

"అన్నయ్యా ఈ చీర చూడు ఎంత బాగుందో. భారతి వదిన కొనుక్కొంది" అప్పుడే స్కూల్‌నుండి వచ్చిన రాధిక చీరనిచూసి మురిసిపోతోంది.

"చాలాబాగుంది. అన్నయ్య నలా ఆఫీస్‌కి వెళ్ళనిచ్చి వదిన యిలా బజారు వెంట పడిందన్న మాట" నవ్వుతూ అన్నాడు రవి.

"బజార్లోకాదు. ఇంటిదగ్గరేకొన్నది. చిన్న వదిన సెలెక్టు చేసిందిట. చాలా బాగుందికదూ?" అన్నది రాధిక.

"మీ వదిన సెలక్షన్ చాలా మంచిది. మెచ్చుకొంటున్నాను" ఓరగా సుధవైపు చూస్తూ అన్నాడు రవి.

"పెద్ద వదిన నిన్నుకూడా ఒకటి తీసుకోమన్నదటగా. ఎందుకు తీసుకోలేదు?" రాధిక.

"నువ్వు కూడా ఒకటి తీసుకోపోయావు" అన్నాడు రవి. సుధ ఏం మాట్లాడలేదు.

"పాపం తీసుకొనేదే. నువ్వు యివ్వలేవు. వదిన దగ్గర డబ్బులు లేవు. ఎలా తీసుకొంటుంది." అన్నది రాధిక.

సుధ కళ్ళనిండా నీళ్ళు నిండాయి. నెమ్మదిగాలేచి అవతలిగదిలోకి వెళ్ళింది.

"వదిన దగ్గర తీసుకుంటే నేను మళ్ళీ యిచ్చేవాడినిగా" అన్నాడు రవి.

"ఏమో ఇవన్నీ నాకు తెలియవు మీ శ్రీమతిగారినే అడుగు చెప్తుంది" వెళ్ళిపోతూ అన్నది రాధిక.

రాత్రి భోజనాలు అయిన తర్వాత సుధని పలకరించాడు రవి.

"నువ్వుకూడా అలాంటి చీర తీసుకొంటే బాగుండేదిగా."

"ఎందుకు బాగుండదు చాలా బాగుంటుంది" విసుగు.

"మరెందుకు తీసుకోలేదు."

"మరీ అంత అమాయకంగా మాట్లాడకండి. నాదగ్గర డబ్బులులేందే ఎలా తీసుకోను?"

"వదిన ఇస్తానంది కదా? నేను వదినకి మళ్లీ యిచ్చేవాడినిగా."

"అలా నా కిష్టంలేదు. ఇంతకు ముందు రెండుసార్లు అక్కదగ్గర డబ్బు తీసుకొని రెండుచీరలు కొన్నాను. మీరు డబ్బుయిచ్చినా అక్క పుచ్చుకోలేదు."

"పోనీలే. అలాంటిచీర బజారులో పట్టుకొస్తాను" నెమ్మదిగా అన్నాడురవి.

"థ్యాంక్స్. నాకు అక్కరలేదు. ఆ చీరచూసి రాధిక ముచ్చటపడుతోంది. తెచ్చి రాధికకి యివ్వండి."

తెల్లబోయాడు రవి.

మరుసటివారం భారతి పిల్లలు సుచరితా, సునీతా చార్మినార్ దగ్గరికి వెళ్లాలని పేచీ పెట్టారు.

"పిన్నితో పంపిస్తాను. అల్లరి చెయ్యకండి" అని చెప్పింది భారతి. ఇద్దరూ సుధ దగ్గరికి వెళ్ళారు.

"త్వరగా తలదువ్వుకో పిన్నీ, చార్మినార్ దగ్గరికి పోదాం" సుచరిత.

"అక్కడ బోలెడు గాజులు వుంటాయి. మనం బోలెడు కొనుక్కుందాం" అన్నది సునీత.

"హోటల్ కి కూడా పోదాం పిన్నీ" అన్నది సుచరిత.

సుధ గుండెలలో రైళ్ళు పరిగెత్తుతున్నాయి. వీళ్ళని వెంటబెట్టుకొని బయటికి కదిలితే కనీసం పది రూపాయలైనా వదిలిస్తారు.

"వీళ్ళగోల పడలేకుండా వున్నాను. వీళ్లనలా ఒకసారి తీసికెళుదూ" అన్నది భారతి.

"తలనొప్పిగా వుంది" నెమ్మదిగా అన్నది సుధ.

"ఏంఫరవాలేదు పిన్నీ. నువ్వు రాకపోతే నేను కిందపడి ఏడుస్తాను" అన్నది సునీత.

"దాని విషయం నీకు తెలుసుగా, అన్నంత పనీ చేస్తుంది. నా మాటవిని త్వరగా బయలుదేరు" అన్నది భారతి.

గత్యంతరంలేక బయలుదేరింది సుధ.

"బయటకి వెళ్తున్నావు కదా. మొన్న తెచ్చుకున్న గాజులు పగిలిపోయాయి. అలాంటి గాజులు తెచ్చిపెట్టు వదినా" అంటూ రెండు రూపాయలు యిచ్చింది రాధిక.

"వీళ్లు హోటల్ కి పోతామని పేచీ పెడుతున్నారు. వీలయినవరకూ తీసికెళ్లకు కూల్ డ్రింక్స్ యిప్పించి, స్వీట్ బాక్స్ ఒకటి కొనిపెట్టు" అంటూ పది రూపాయలు యిచ్చింది భారతి.

"సుధా ఎక్కడికమ్మా!" పలకరించారు అత్తగారు.

సుధకంటే ముందు సునీత చెప్పేసింది.

మొన్న భారతి చీరకొనుక్కున్నప్పుడు నువ్వు కొనుక్కోనేలేదుకదూ. నువ్వు కూడా ఏదైనా చీర కొనుక్కో" అంటూ బీరువాదగ్గిరికి వెళ్ళి పాతికరూపాయలు ఇచ్చింది ఆవిడ.

పిల్లలిద్దరూ రిక్షాలో ఎన్నో కబుర్లు చెప్తున్నారు. సుధ అవేమీ వినటంలేదు. రవిమీద పట్టరానికోపం వచ్చింది.

రాధిక ఎప్పుడూ యింగ్లీషు సినిమాలు చూస్తుంది. సుధని బ్రతిమాలి తనతో తీసికెళ్తుంది. భారతి ఎప్పుడో ఆరునెలలకోసారి తెలుగు సినిమా చూస్తూవుంటుంది. పిల్లలని రాధికకి అప్పగించి సుధని తోడు తీసికెళ్తుంది.

తనడబ్బుతో రాధికని సినిమాకు తీసికెళ్ళాలనే కోరిక, కోరికగానే మిగిలిపోయింది.

పిల్లలకి కావలసిన బొమ్మలూ, ఆటవస్తువులూ కొనిపెట్టి హోటల్ కి వెళ్ళింది

సుధ. రాత్రి తొమ్మిదయిన తర్వాత యింటికి చేరుకొంది.

ఆ యింట్లో ఎవరూ యిలా సరదాగా షికార్లు కొట్టరు. పిల్లలుమాత్రం అప్పు డప్పుడూ వాళ్ళ నాన్నతో కలసి తిరు గుతూ వుంటారు. ఆరోజు వాళ్ల నాన్న క్యాంప్‌లో వున్నారు. వీళ్ళపోరు పడలేక సుధతో పంపింది భారతి.

"డాడీతో వెళ్తే యింత బాగుండదు పిన్నీ. ఎంచక్కా నువ్వేం కోప్పడ లేదు మమ్మల్ని" అన్నది సుచరిత.

మెల్లగా నవ్వింది సుధ.

"మీరొచ్చి ఎంతసేపయింది తీరిగ్గా కబుర్లు చెప్పుకొంటున్నారు?" అన్నది రాధిక.

"ఇప్పుడే వచ్చాం" అన్నది సునీత.

"హోటల్‌లో బోలెడు తిన్నాం! పిన్నీ ఏంతినలేదు. గాజులు, రిబ్బన్లూ, ముత్యాల దండలూ కొనుక్కున్నాం" అన్నది సుచరిత.

---

(79 వ పేజీ తరువాయి)

మాత్రం ఆవతల పిల్ల రెడీగా ఉందా ఏమిటి?—అంతగా ఈ ముహూర్తానికే పెళ్ళి అయిపోవాలంటే నేనూ పూర్ణా పెళ్ళి చేసుకుంటే సరి."

నాన్నా అమ్మా మొహాలు చూసు కున్నారు.

నేనూ ఒదినా మొహాలు చూసు కున్నాం.

"మరి నీకంటే అది ఏడాది పెద్ద కదరా" అని నసిగారు నాన్న.

"దానికేంలే మామయ్యా ఆమాత్రం పెద్దవడం మంచిదే. నాకంటే పెద్దదై న తమాత్రాన పూర్ణ నాకంటే పొడుగై పోయిందా. నే చెప్పినట్టు విననంటుందా? నేను వాతేరులో చదివినప్పుడు ఇంటా విడ, వంటావిడ అందరూ నాకంటే పెద్దే. మా యింట్లో నాకన్నీ చూసిపెట్టిన అమ్మ, అక్కలూ అందరూ నాకన్న పెద్ద. ఈ మూడేళ్ళూ అమెరికాలో నా కన్నీ అమర్చిపెట్టిన రోజ్ నాకంటే పెద్దది. ఎవ్వరూ నా కెదురు తిరగలేదు. నేనేలాగంటే అలాగ చేసుకొచ్చేరు—ఆడ వాళ్ళు పెద్దైతేకూడా ఏం చెయ్యలేరు మామయ్యా. మనం జరుపుకోడంలో ఉంటుంది. ఆ విషయం నా కొదిలై. మిగతా సంగతులు చెప్పండి—"

"మీ నాన్నతో మాట్లాడక్కర్లేదుట్రా మరి!" అని నాన్న లేచాడు. సుధాకర్ కూడా లేచాడు.

"నాన్న! — ఇంకెక్కడి నాన్న? ఇప్పుడు నాముందు నిల్చి మాట్లాడుతార నుకున్నావా? మాట్లాడితే నువ్వు సమా ధానం చెప్పగలవా? ఆమెరికానుంచొచ్చిన కొడుకు మామయ్యా! కట్నంసంగ తేమిటని అడిగాడంటే మీ పనేమౌ తుందో చూసో్క. అంచేత ప్రస్తుతం నే చెప్పినట్టు చెయ్యండి.... ఇంతకీ పూర్ణా, నీ యిష్టం చెప్పేవేకాదు!" సుధాకర్ నవ్వుతూ నావేపొస్తున్నారు,

నేనేం చెప్పను. నా కింతకంటే కావల్సిందేముంది?.... అదేమిటి సుధాకర్ నా దగ్గిరగా వచ్చేస్తున్నాడు! నాకు సిగ్గు వెయ్యటం మొదలుపెట్టింది. ★

(అమ్మ చెప్పిన కథ ఆధారంగా)

"మా యిద్దరికీ రెండు స్వీట్ బాక్స్ కొనిపెట్టింది వన్ని" అన్నది సునీత.

"మరి నాకేం తేలేదా" అన్నది రాధిక.

"నీ గాజులు దొరకలేదు" రెండు రూపాయలు యిచ్చేసింది సుధ.

"అమ్మ చీర కొనుక్కోమని డబ్బు యిచ్చిందటా ఏం చీర కొనుక్కున్నావు?" రాధిక.

"నా మాటకేంగానీ, నీకో మంచి కానుక యిస్తాను తీసుకొంటావా?"

"ఓ"

"ప్రామిస్ చేయాలి"

"నమ్మకం లేదా? తప్పకుండా తీసుకొంటాను. మా వదిన యిచ్చే ప్రప్రథమ కానుక కాదనగలనా?" నవ్వుతూ అన్నది రాధిక.

పాకెట్ అందించింది సుధ.

"ఈ చీర నాకెందుకు వదినా, అమ్మ నిన్న కొనుక్కోమన్నదిగా" ఆశ్చర్యంగా అన్నది రాధిక.

"ఏం ఫరవాలేదు రాధ. నీకేమయినా యివ్వాలని ఎప్పటినుండో అనుకొంటున్నాను" అన్నది సుధ.

రాత్రి రవి యింటికి రాగానే చీర చూపించింది రాధిక.

"అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్టు అమ్మ యిచ్చిన డబ్బుతో రాధికకి చీర కొనిపెట్టావా?" అని నవ్వాడు రవి.

"అమ్మ పెట్టినా పెట్టదు. అడుక్కోనీయదు అన్నట్టు మీరు డబ్బులు యివ్వరు. ఏదో డబ్బుతో కొనిస్తే మీకెందుకు?" కోపంగా అన్నది సుధ

"మీ సామెతల పోట్లాట ఆపండి. నాతల తిరిగిపోతోంది" అన్నది రాధిక.

"నా అలమారులో పాకెట్ వుంది తీసుకురా. వదినకి మంచి ప్రజెంటు తెచ్చాను" రాధికతో అన్నాడు రవి.

రాధిక తెచ్చియిచ్చింది

పాకెట్ విప్పి చీర సుధకి యిచ్చాడు రవి.

"అచ్చు పెద్దవదినకి వున్నలాంటి చీరే. చాలా బాగుంది ఈసారి సినిమాకి వెళ్ళేటప్పుడు ఈచీర కట్టుకో వదినా. నేను పెద్దవదిన చీర కట్టుకుంటాను. చక్కగా యిద్దరకి ఒకేరంగు డ్రెస్. ఎంత బాగుంటుంది, చీర అమ్మకి చూపించివస్తాను" అంటూ హడావిడిగా పరిగెత్తింది రాధిక.

"ఇప్పుడు తృప్తిగా వుందా?"

"ఎందుకు?"

"ఆచీర నీకు నచ్చింది కదా అందుకు"

"ఆరోజే కొనుక్కొనివుంటే బాగుండేది. ఇప్పుడెందుకు?"

ఎప్పుడైతేనేం. చీర నచ్చిందిగా?"

"ఒక్క పాతిక రూపాయలు నా దగ్గర వుండకూడదా. ఆరోజు అక్కతో పాటు చీర కొనుక్కొనివుంటే ఎంతో బాగుండేది ఎంత చెప్పకపోయినా డబ్బులులేక కొనుక్కోలేదని రాధిక ఉండలేక అనేసింది" అన్నది సుధ.

"ఏమిటో నీ గోల నువ్వు కొంటే ఏమయింది నేనుకొంటే ఏమయింది" అన్నాడు రవి.

"ఆ మాటే నేనూ అంటున్నాను. మీరుకొంటే ఏమయింది నేను కొంటే ఏమయింది?" అన్నది రాధిక.

రవి ఏం మాట్లాడలేదు.

మర్నాడు రవి ఆఫీసుకి వెళుతున్నాడు.

"ఒక ఐదు రూపాయలు యిచ్చి వెళ్ళండి" అన్నది సుధ,

"ఎందుకు?"

"పిల్లలు ఎగ్జిబిషన్‌కి వెళ్ళాలంటున్నారు. వాళ్ళకేమైనా కొందామని" అన్నది సుధ.

"వదిన యిస్తుందికదా?" అంటూ ముందుకు సాగాడు.

"నేను ఏమైనా కొనుక్కుంటాను" అన్నది సుధ.

"ఏమిటి" అంటూ వచ్చింది భారతి.

"పిల్లల్ని ఎగ్జిబిషన్‌కి పంపుతున్నారటగా ఒక ఐదు కావాలంటుంది" అన్నాడు రవి.

"నువ్వెందుకు సుధా, నేను ఇస్తానుగా" అన్నది భారతి.

"ఆమాటే నేనూ అంటున్నాను వదినా" అన్నాడు రవి.

భారతి వెళ్ళిపోయింది.

"నేనేమైనా కొనుక్కుంటా నంటున్నానుగా ?"

"ఏదైనదగర తీసుకో తర్వాత యిస్తాను" అంటూ వెళ్ళిపోయాడు రవి.

అలాగే నిలబడిపోయింది సుధ. ఏదో ఆలోచనలు మనసులో మెదులుతున్నాయి. ఈ యింటిలో అడుగుపెట్టిన మొదటిరోజులన్నీ గుర్తుకు వస్తున్నాయి

స్నో, ఫేస్‌పౌడర్, హెయిర్ ఆయిల్ లాంటివి అయిపోగానే చెప్పేది సుధ. వెంటనే తెచ్చిపెట్టేవాడు రవి ఆ అదృష్టానికి మురిసిపోయింది సుధ. చేతికి డబ్బు యివ్వకపోతేనేం ఏంకావాలన్నా తెచ్చిపెడుతున్నాడుకదా అని మనస్ఫూర్తిగా ఆనందించింది.

రోజులు గడుస్తున్న కొద్దీ చేతిలో కానీలేకుండా ప్రతీక్షణం కష్టం అయిపోయింది సుధకి.

"ఎన్ని జడ వేస్తావు" అన్న సునీత మాటలతో వులిక్కిపడి ఈ లోకంలోకి వచ్చింది సుధ.

మధ్యాన్నం జాకెట్ కుట్టుకొంటోంది సుధ, "పోస్టు"-అరుపు విని వసారాలోకి వచ్చింది. కవర్ చింపి చదువుకొంది. మరోసారయితే ఆ వుత్తరం చదువుకొని వొంటపోయేది. ఇప్పుడు మాత్రం దిగులుగా కూర్చుంది సుధ.

మరది ప్రభాకర్ వ్రాసిన వుత్తరం అది. ప్రభాకర్ కలకత్తాలో యం. బి. చదువుతున్నాడు. సుధకి ప్రాణమిత్రుడు ఎంతో చనువుగా వుంటాడు. చాలా సరదాగా మాట్లాడుతూ వుంటాడు. సుధనీ, రాధికనీ, పిల్లల్నీ హైదరాబాదు అంతా తిప్పుతూ వుండాడు.

ఒకసారి అందరినీ హోటల్‌కి తీసికెళ్ళాడు ప్రభాకర్ బిల్ పదీ చిల్లర అయింది

"ఎవరైనా ఓ రూపాయి వుందా?" ఓ, సారీ నీ దగ్గర డబ్బులుండవు కదూ" అని రాధికని అడిగాడు. రాధిక ఇచ్చింది చెళ్ళుమని కొరడాతో కొట్టినట్లయింది సుధకి.

మరోసారి యిలాగే డబ్బులు అవసరమై వదినా రెండురూపాయలున్నాయా మర్చిపోయాను అన్నయ్య నీకేం ఇవ్వడుకదూ అన్నాడు ప్రభాకర్.

తన దగ్గర డబ్బులు లేకపోయినా

బాధ లేదు. రవి తనకి డబ్బులు యివ్వ డని అందరికీ తెలియటం, అందరూ అలా అనటం సుధకి యిష్టంలేదు.

ఆరోజు ఎగ్జిబిషన్‌కి వెళ్ళటం ఇష్టం లేదు సుధకి. భారతి బ్రతిమాలి పంపింది.

సాయంత్రం డబ్బుగురించి ఆలోచి స్తోంది సుధ. మామగారుపొలం అత్త గారిపేర వ్రాసిపోయారు. ఆపొలంమీద వచ్చేబియ్యం సంవత్సరం అంతా సరి పోతాయి. హైదరాబాద్‌లోనే ఈయిల్లు కాకుండా మరోయిల్లు వుంది. నెలకి రెండువందలు వస్తాయి. ఆడబ్బు అత్తగారు తనదగ్గర వుంచుకొని పండు గలకి, కోడళ్ళకి, మనుమరాళ్ళ బట్టలు కుట్టిస్తూ వుంటుంది. పభాకర్‌కి కూడా పంపుతూ వుంటుంది. ప్రభాకర్ లోన్ తీసుకొని చదువుకొంటున్నాడు. ప్రతి నెలా ఒక పది రూపాయలు కావాలంటే అత్తగారిని అడిగితే సంతోషంగా యిస్తారు. అయినా యిష్టంలేదు సుధకి.

బావగారు జీతం రాగానే రాధికని పిలిచి పది రూపాయలు యిస్తారు. సుచ రితకీ, సునీతకి కలిపి ఆరు రూపాయలు యిస్తారు. అంత చిన్న పిల్లలకి కూడా పాకెట్ మనీ యిస్తుంటే ముచ్చట పడు తుంది సుధ.

ఇక భారతికి డబ్బు విషయంలో కొదువలేదు. బావగారు ఎంత కావాలన్నా యిస్తారు. పుట్టింటివాళ్లు బాగా వున్న వాళ్ళు. భారతికి ఎప్పుడూ డబ్బు పంపు తూనే వుంటారు చీర సారెల కోసం.

రవి జీతం రాగానే ఒక వంద అన్నయ్యకి యిస్తాడు. మిగిలిన డబ్బు తనే వాడుకుంటాడు.

అత్తగారి దగ్గరనుండి, సుచరితా, సునీతలవరకూ పాకెట్‌మనీ వస్తోంది. సుధకి మళ్ళీ రవిమీద పట్టరాని కోపం వచ్చింది.

ప్రతినెలా ఓ పాతిక రూపాయలు పంపమని వ్రాస్తే అమ్మ పంపుతుంది. అయినా యిష్టంలేదు సుధకి.

"రవి డబ్బు యివ్వడు. అందుకే అమ్మదగ్గరినుండి తెప్పించుకొంటోంది" అని అందరూ అనుకోవటం భరించ లేదు సుధ.

"అల్లుడు అమ్మాయి చేతిలోకి ఏమీ యివ్వడు" అని అమ్మ అనుకోవటం సహించలేదు సుధ.

సుధకి ఏం కావాలన్నా తెచ్చి యిస్తాడు రవి. డబ్బు లేకపోయినా ఎలాగో ఒకలాగా కాలం గడపవచ్చు కానీ అందరూ "పాపం సుధకి రవి డబ్బు చేతికి యివ్వడు" అని జాలి పడటం యిష్టంలేదు సుధకి.

ఏదో ఆలోచన తళుక్కున మెరి సింది సుధముఖం కళకళలా పోతోంది బీరువాలో మూలపడివున్న రెండు జాకెట్లు తీసి కత్తిరించింది.

సాయంత్రం రవి రాగానే,

"టైలర్‌కి ఐదు రూపాయలు యివ్వాలి" అన్నది వెంటనే ఐదు యిచ్చాడు రవి.

ప్రతి నెలా రెండుమూడు జాకెట్లు కొంటూనే వుంటుంది భారతి. తనతో పాటు సుధకికూడా కొంటుంది. టైలర్‌కి యివ్వకుండా జాకెట్స్ కుట్టుకొని ఆ డబ్బులు తీసుకుందామని నిశ్చయించు కొంది సుధ, ఎవరూ చూడకుండా

జాకెట్స్ కుట్టుకుందామనుకొంది. భారతి గానీ రాధికగానీ చూసినా. వీటికోసం రవిదగ్గర డబ్బు తీసుకొంటానని వూహించనైనా వూహించరు.

సుధ హృదయం ఆనందసాగరంలో తేలిపోతోంది రాధికని సినిమాకి తీసికెళ్ళవచ్చు. పిల్లలికి స్వీట్స్ కొనిపెట్టవచ్చు. ఎప్పుడైనా భారతక్కకి జాకెట్ కొనిపెట్టవచ్చు, ప్రభాకర్‌ని హోటల్‌కి తీసికెళ్ళవచ్చు. పళ్ళూ కొబ్బరికాయలూ కొని అత్తగారిని గుడికి తీసికెళ్ళవచ్చు.

ఎన్నో వూహించుకొంటుంది సుధ.

సుధ తనకోసం ఒక్క కానీఅయినా వాడుకోదు. అయినా అందులో ఏదో తృప్తి.

భర్తలో చిన్నలోపమైనా, పెద్దలోపమైనా వుంటే ఆ లోపం యితరులకి తెలియటం ఏమాత్రం సహించదు భారత స్త్రీ.

ఇంట్లో అం రూ "రవి సుధకి పాకెట్ మనీ యిస్తున్నాడు"-అని అనుకోవాలని సుధ వాంఛ.

★

—o—

